


19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు 9


# డివిజన్-9 పరిధిలో పర్యటించిన ఈడీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-9 పరిధిలోని కేపీహెచ్ బీ, సర్దార్ నగర్, ప్రగతి నగర్, మూసాపేట్ లతో పాటు పలు ప్రాంతాలలో గురువారం ఈడీ మయాంక్ మిట్టల్ సందర్శించారు. మొదటగా కేపీహెచ్ బీ అదిత్య హోమ్స్ వద్ద జరుగుతున్న సీవరేజ్ ట్రంక్ మెయిన్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సాఫ్దార్ నగర్ లో ప్రతిపాదిత ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రగతినగర్, మూసాపేట్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా తీరును పరిశీలించారు.

అనంతరం ఎంసీసీఫిర్యాదులను సకాలంలోనే పరిష్కరించాలని సూచించారు. అలాగే ట్యాంకర్ మేనేజ్మెంట్, ఏఎంఎస్ ఏజెన్సీల పనితీరు వంటి అంశాలపై డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం, మేనేజర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్‌కు

# సర్వం సిద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేటి ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపడతామని, ఈసారి ప్రత్యేక అనుమతితో 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఓ ప్రత్యేక అధికారిని కూడా నియమించినట్లు చెప్పారు. మొత్తం 186 మంది కౌంటింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారని, కౌంటింగ్ ప్రక్రియను నిరంతరం రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ)పరిశీలిస్తారని కర్ణన్ తెలిపారు. అలాగే ఫలితాల వివరాలు ఎల్ఈడి స్క్రీన్, ఈసీ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అందిస్తామని, అభ్యర్థులు, ఏజెంట్లు తప్ప ఇతరులకు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు.

# యునాని వైద్యశాల తనిఖీ

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలిలోని ప్రభుత్వ యునాని వైద్యశాల (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్) ను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రోగులకు అంది స్తున్న వైద్య సేవలను డాక్టర్ సానియా ఫాతి మా, ఫార్మాసిస్ట్ దయానందను అడిగి తెలు సుకున్నారు. అలాగే ఆసుపత్రి పరిసరా లను పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, పారి శుద్ధ్యం విషయమై మున్సిపల్ శానిటేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్ల ప్పుడూ పరిశు భ్రంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ, ప్రతి ప్రజా వైద్యశాలలో నాణ్యమైన సేవలు అందేలా కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు జె.ఎ.సి వెంకన్న, ఉస్మాన్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో సృజనాత్మకతను పెంపొంది మానసిక వత్తిడిని తగ్గించేందుకు

# వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బాలికల్లో సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు మానసిక ఒత్తిడిని తగ్గించే వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం నింబోలిఅడ్డ ప్రభుత్వ బాలికల వసతి గృహం (జువెవైల్ జస్టిస్ శాఖ)లో నావార్ధ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల అభిరుచి మేరకు వసతి గృహంలో నిరూపయోగంగా ఉన్న వస్తువులను సృజనాత్మతతో ఉపయోగకరమైన కొత్త వస్తువులను తయారుచేసేవిధంగా ప్రత్యేకంగా తర్ఫీదు అందించాలన్నారు. మిగతా 2లో



## హైమాస్ట్ లైట్స్ ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లో ఏర్పాటు చేస్తున్న హైమాస్ట్ లైట్స్ తో డివిజన్ మరింత సుందరంగా మారుతోందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్ తో కలిసి ప్రత్యేక పూజలు చేసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా ఉదయం, సాయంకాలం లో సీనియర్ సిటిజన్స్ మరియు స్థానిక వాసులు వాకింగ్, వ్యాయామం ద్వారా దేహదారుఢ్యాన్ని పెంపొందించుకుంటారు వారిని దృష్టిలో పెట్టుకుని హుడా ట్రేడ్ సెంటర్ పార్క్ లో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ప్రారంభించు కోవడం జరిగిందని తెలిపారు.మౌలిక సదుపాయాల్లో భాగంగా హైమాస్ లైట్స్?ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ సార్, వైస్ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథం, జనరల్ సెక్రటరీ నరసింహారావు, ట్రెజరర్ వేణు మోహన్ రావు, జాయింట్ సెక్రటరీ పాండు రంగయ్య, బుచ్చి రెడ్డి, నరసింహ రెడ్డి, లక్ష్మణ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, వేణు మోహన్ రావు, గోపి యాదవ్, సుబ్బారావు, సుధాకర్, కవి, భాస్కర్, మనోహర్ రావు, జివి రావు, సత్యనారాయణ మూర్తి, శర్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే పరమావధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.

### బిఆర్ఎస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : 131 కుత్బుల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నరసింహ రెడ్డిలు తమ పుట్టిన రోజు సందర్భంగా గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నరసింహ రెడ్డిలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి పరిష్కారం కోసం అహర్నిశలు శ్రామిస్తూ ప్రజా సేవకు అంకితమై వారి మన్ననలు చురగొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో సృజనాత్మకతను పెంపొంది మానసిక వత్తిడిని తగ్గించేందుకు

# వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి




**మొదటిపేజీ తరువాయి...** ఇట్టి కార్యక్రమాలు చేపట్టడంతో బాలికల్లో సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు మానసిక వత్తిడిని తగ్గించవచ్చున్నారు. నావార్థ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పిల్లతో మాట్లాడుతూ విద్య ఒక విలువైన ఆయుధమని ఓపెన్ టెన్త్, ఇంటర్ చదువుతోపాటు ఏంచుకున్న అంశంలో శ్రద్ధగా కష్టపడి పనిచేయాలన్నారు. ఇక్కడ అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ,టైలరింగ్,బ్యూటీషియన్,మగ్గం వర్క్‌వంటి కోర్సులతోపాటు ఈ నావార్థ్ కార్యక్రమంకూడా బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ప్రతి ఒక్కరూ శ్రద్ధతో కోర్సులను పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భోజనశాల,వంట గదిని పరిశీలించి,గదులను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని,ఆహార పదార్థాలను రుచిఊసి మెనూ ప్రకారం అందించాలని, బాలికలకు అందుతున్న సదుపాయాలను అడిగితెలుసుకున్నారు. బాలికలకు ఆరోగ్య పరీక్షలను ఏప్పటికప్పుడు చేపట్టాలని, వసతి గృహంలో గదులతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు మైథిలి.వయోవృద్ధుల శాఖ ఏ.డి. రాజేందర్,జాయింట్ డైరెక్టర్ ఎఫ్.ఎం. మంజుల,వైద్యురాలు డా. జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో ఏపీ, తెలంగాణలో 14 టాటాఈవీ మెగా చార్జర్ల ప్రారంభం

సూర్యాపేట, మేజర్‌న్యూస్: భారత దేశ ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) ఉద్యమంలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేస్తూ, దేశంలోనే అతిపెద్ద ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ విద్యుత్ కేంద్రాలు, భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా, పూర్తిస్థాయి సిబ్బందితో కూడిన బహిరంగ ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు. ఇవి ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత , సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయి.సహకార విస్తరణ 2.0 విధానం కింద దేశవ్యాప్తంగా ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించడంలో భాగంగా, టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుంది. ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోంది. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయి. ప్రవేశపెట్టడం, తద్వారా భారతదేశంలో నిజంగా అవాంతరాలు లేని సుదూర ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేయడం.

ఈ చారిత్రక ప్రారంభోత్సవంపై టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, బాలజీ రాజన్ మాట్లాడుతూ, "ఎలక్ట్రిక్ వాహనాల విప్లవం తన బలమైన వేగాన్ని కొనసాగిస్తున్నందున, సులభంగా అందుబాటులో ఉండే, విస్తృతమైన, నమ్మదగిన ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అవసరం చాలా అత్యవసరమైంది. వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ప్రారంభించడం మాకు గర్వకారణం. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయి. ఇప్పుడు దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ ఉండటం, వేగవంతమైన, నమ్మదగిన మరియు ఇంధనం నింపుకొనే కేంద్రం వంటి ఛార్జింగ్ అనుభవాలకు మా అంకితభావాన్ని బలోపేతం చేస్తుంది. ఇది భారతదేశం అంతటా సులభమైన రవాణాను నడిపిస్తుంది" అని అన్నారు.ఈ ప్రారంభంపై వోల్‌ట్రాన్, సీఈఓ, రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీతో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఈ కూడళ్లలో ఇరవైనాలుగు గంటలూ సిబ్బంది ఉంటారు, వినియోగదారులు ఛార్జింగ్ తర్వాత నగదు, కార్డు లేదా యుపిఐ ద్వారా చెల్లించవచ్చు కాబట్టి ఛార్జ్ చేయడానికి వారికి ఎటువంటి యాప్ అవసరం లేదు. దీనికి తోడు, ఈ కూడళ్లన్నీ చల్లటి ఎయిర్ కండిషన్డ్ లాంజ్‌లు, శుభ్రమైన విశ్రాంతి గదులు, అనేక ఆహారాలు కూడా అందుబాటులో ఉన్నాయి. టాటా.ఈవీ తో కలిసి, మేము భారతదేశంలో ఈవీ ఛార్జింగ్ యొక్క భవిష్యత్తును వేగవంతమైన, నమ్మదగిన, అత్యంత సౌకర్యవంతమైనదిగా పునఃసృష్టిస్తున్నాము. ఈ వేగాన్ని కొనసాగించి, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని మేము ఎదురుచూస్తున్నాము" అని అన్నారు.

## హైదరాబాద్‌లో బ్లాక్‌బాడ్ కొత్త కార్యాలయ ప్రారంభం



మాదాపూర్ మెజార్ న్యూస్ : సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్లాక్‌బాడ్ సంస్థ, భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించి సంవత్సరం పూర్తైన సందర్భంగా హైదరాబాద్‌లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. హైటెక్‌సిటీలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సంస్థ గ్లోబల్ ఆపరేషన్ల విస్తరణలో కీలక కేంద్రంగా నిలవనుందని బ్లాక్‌బాడ్ ప్రకటించింది. నిధుల సేకరణ, ఆర్థిక నిర్వహణ, డిజిటల్ డొనేషన్లు, గ్రాంట్‌మేకింగ్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, విద్యా నిర్వహణ వంటి విభాగాల్లో ఆవిష్కరణాత్మక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి సామర్థ్యాన్ని మరింత బలపరచడమే ఈ కేంద్ర లక్ష్యమని సంస్థ తెలిపింది. ఏఐ సమీకరణ, క్లౌడ్-నేటివ్ డెవలప్‌మెంట్, డేటా మాడర్నైజేషన్ వంటి రంగాల్లో హైదరాబాదే సరైన వేదికగా ఉందని సంస్థ నాయకత్వం అభిప్రాయపడింది."ప్రపంచ స్థాయి ప్రతిభను కలిగిన నగరం హైదరాబాద్. సాంకేతికతకు అనుకూలమైన వాతావరణం కూడా ఇక్కడే. ఇవి రెండూ బ్లాక్‌బాడ్ లక్ష్యాలతో పూర్తిగా కలిసిపోయాయి," అని సంస్థ సీఎఫ్ పనితీరు అధికారి కెవిన్ గ్రెగోయర్ అన్నారు. భారత మార్కెట్‌లో దీర్ఘకాల పెట్టుబడికి ఈ కార్యాలయం చిహ్నమని ఆయన పేర్కొన్నారు."గత సంవత్సరం నుంచి బలమైన, విభిన్న బృందాన్ని నిర్మించాం. ఇంకా ఆవిష్కరణలు దృష్టి పెట్టే ప్రతిభావంతులను నియమించుకుంటున్నాము," అని ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రజీవ్ గగ్రియా తెలిపారు. నిజమైన ప్రభావం చూపే సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావాలనుకునే నిపుణులకు హైదరాబాద్ సరైన వేదిక అని ఆయన అన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, నాయకత్వ శిక్షణ, చేర్పు వంటి అంశాల్లో బ్లాక్‌బాడ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని హెచ్‌ఆర్ విభాగ డిప్యూటీ హెడ్ కైల్ క్రాగర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకునేలా, అలాగే సమాజంపై సానుకూల ప్రభావం చూపేలా సంస్థ చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT, RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR**

O.S. No. 554 OF 2025

BETWEEN:

Sunayana Raju ...Plaintiff

AND

1. The M.R.O, Gandipet Mandaland
2. All Concerned ...Defendants

To,

All concerned,

Please take notice that the plaintiff herein have filed the above suitfor declaration to declare the plaintiff as the legal heir and successor of LATE NALINI KANTA BISWAL, if any persons have any objections or claims, may appear before Hon'ble court on 19-11-2025 at 10:30 AMeither in person or through advocate, otherwise the matter will be decided in your absence.

(By Order Of the Hon'ble Court)

**B. MALLIKARJUN REDDY**
(Advocate),
# 402, 5th Floor, Satyabhama Complex, Opp. Saibaba Temple, Bhagya Nagar, Colony, Kukatpally, Hyderabad - 72.
Contact: 9985566377.

## చిన్నవయసులోనే మధుమేహం- రోజువారీ వ్యాయామం తప్పనిసరిగా ఉండాలి : కామినేని వైద్యుల సూచన

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా ప్రస్తుతం మన సమాజం లో మధుమేహం తీరుతెన్నులు, దానివల్ల వచ్చే సమస్యలు, పరిష్కార మార్గాల గురించి నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ బి. శ్రావ్య, కన్సల్టెంట్, కన్సల్టెంట్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ భవాని వివరించారు. ఇంతకుముందు కొన్ని దశాబ్దాల క్రితం కనీసం 40-50 ఏళ్లు దాటినవారే మధుమేహం బారిన పడినట్లు గుర్తించేవారు. ఇప్పుడు ఇంకా బాగా చిన్నవయసులోనే, అంటే 15-20 ఏళ్ల వయసులోనే ఈ సమస్య కనిపిస్తోంది. ఇందుకు ప్రధాన కారణం జీవన శైలి మార్పులు. తగినంత నిద్ర లేకపోవడం,వ్యాయామం చేయకపోవడం, మారుతున్న ఆహారపు అలవాట్లు.. వీటన్నింటివల్ల అధిక బరువు, ఊబకాయం, దాంతో పాటే మధుమేహం కూడా వస్తున్నాయి. సాధారణంగా మధుమేహం అనేది రెండు రకాలు. మొదటిది టైప్-1. అంటే.. శరీరంలో ఏవో తెలియని మార్పుల వల్ల పాంక్రియాస్ ప్రభావితమై, తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాక మధుమేహం వస్తుంది. వాళ్లకు జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వాల్సిందే. కానీ రెండోది టైప్-2. ఇది ప్రధానంగా జీవనశైలి మార్పుల వల్ల వచ్చేది. మన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారానే దాన్ని నియంత్రించుకోవచ్చు. గతంతో పోలిస్తే చాలా చిన్నవయసులోనే ఎక్కువమంది మధుమేహం బారిన పడుతున్నారు. మా ఆస్పత్రికి రోజూ ఔట్పేషెంట్ విభాగంలో 20-30 మంది మధుమేహ బాధితులు వస్తుంటే, వారిలో దాదాపు 30% మంది చిన్నవయసువారే ఉంటున్నారు. కొందరికి 20లు, 30లలోను ఇంకా కొందరికి 10-15 ఏళ్ల వయసులో కూడా వస్తోంది. ప్రధానంగా ఇలా చిన్నవయసులో వచ్చేవారిలో ఎక్కువమందికి ఊబకాయం ఉంటోంది. జీవనశైలి మార్పుల వల్ల బరువు పెరిగిపోతున్నారు. చిన్న పిల్లలకు కూడా ఊబకాయం కనిపిస్తోంది. అలాగే మొత్తమ్మీద మధుమేహం ఉన్నవారి సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. గతంలో కేవలం గ్లూకోజ్ ల నియంత్రిస్తే సరిపోతుంది అనుకునేవారు. తర్వాత గత పదేళ్ల నుంచి మధుమేహం ఉన్నవారికి కీలక అవయవాలు అంటే గుండె, కిడ్నీలు, కళ్లు, కాళ్లు.. ఇలా అన్నింటినీ కాపాడాలని గుర్తించారు. అదే ఇప్పుడైతే బరువు విషయాన్ని కూడా చూస్తున్నారు. మధుమేహాన్ని నియంత్రించే మందులతోనే బరువు కూడా తగ్గే అవకాశం ఇప్పుడు ఉంటోందని డాక్టర్ బి.శ్రావ్య తెలిపారు.




బరువును అదుపులో పెట్టాలి : కన్సల్టెంట్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ భవాని మాట్లాడుతూ, "మధుమేహం వచ్చినవారు తప్పనిసరిగా తమ శరీర బరువును వీలైనంత వరకు అదుపులో పెట్టుకోవాలి. మధుమేహ పరీక్షలంటే కేవలం ఏదైనా తినడానికి ముందు, తిన్న తర్వాత చేయించుకునే రెండు రక్తపరీక్షలే కాదు. హెచ్బీఏ1సీ పరీక్ష కూడా చేయించుకోవాలి. దానివల్ల గత కొంతకాలంగా మధుమేహం స్థాయి ఎలా ఉందో అర్థమవుతుంది. దాన్ని బట్టే కచ్చితమైన డయాగ్నసిస్ ఉండి మందులు ఎలాంటివి వాడాలో సూచించగలం" అని చెప్పారు.

## హైదరాబాద్‌లో రెండు రోజుల ఆసియా తలసేమియా కాన్క్లేవ్-26

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఆసియా తలసేమియా కాన్ క్లేవ్(ఎటిసి) 2026ను హైదరాబాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ(టిఎస్ సిఎస్) ఆధ్వర్యంలో 'మిషన్ తలసేమియా-ఫ్రీ ఇండియా-2035' అనే థీమ్‌తో నిర్వహించనున్నట్లు టిఎస్ సిఎస్ అధ్యక్షుడు డా.చంద్రకాంత్ అగర్వాల్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం 2026 జనవరి 10, 11 తేదీల్లో సైప్రస్‌లోని తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్), ఇండియన్ సబ్-కాంటినెంట్ నెట్‌వర్క్ ఫర్ హిమోగ్లోబిన్ డిజార్డర్స్(ఐఎస్ఎన్ డిహెచ్) సహకారంతో హైదరాబాద్‌లోని టిఎస్ సిఎస్ మణి రామ్ రతన్ రతి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డా.ఎస్.సంగీత సత్యనారాయణ(ఐఎఎస్), గౌరవ అతిథిగా సైప్రస్‌లోని తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఆండ్రౌల్లా ఎలెఫ్థెరియో హాజరవుతారని తెలిపారు. ఈ అంతర్జాతీయ కాంక్లేవ్ లో వివిధ దేశాలకు చెందిన నిపుణులు, వైద్యులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, AT: HYDERABAD.**

O.S. No. 4568 of 2025

Between:
Smt. Sarla Darak& ORS .... Plaintiffs

And

The Tahsildar/ Mandal Revenue Officer Nampally
And All concerned .... Defendants

To,
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late Chandu Bai Darak and Late Gopal Das Darakin O.S. No. 4568 of 2025 and the same is posted to 04-12-2025 at 10.30 A.M. for appearance and objections. In case anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte

(BY ORDER OF THE COURT)

M/s **V. Shashikanth Reddy**
**Vishal Jindal**
(Advocates and Associates)
Office at H.No.21-7-631/1,
Ghansi Bazar,
Hyderabad- 02 T.G.
Cell No: 8919117941.

## సైబర్ఎడ్జ్ ప్రారంభంతో దక్షిణ భారత సైబర్ బీమా మార్కెట్‌పై టాటా ఏఐజీ పెద్ద పందెం వేసింది

TATA AIG INSURANCE

హైదరాబాద్/వరంగల్ , మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, కంపెనీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎమ్ ఎస్ఎమ్ఇలను పెరుగుతున్న సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి రూపొందించిన సమగ్ర సైబర్ బీమా పరిష్కారమైన సైబర్ ఎడ్జ్‌ను ప్రారంభించినట్లు నేడు ప్రకటించింది. రాబోయే మూడు సంవత్సరాలలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ ప్రీమియంలో దాదాపు 25% వాటాను అందిస్తుందని టాటా ఏఐజీ ఆశిస్తోంది. అదే సమయంలో ఈ ప్రాంతంలో 2 రెట్ల వ్యాపార వృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

తమ ఫైనాన్షియల్ లైన్స్ పరిధిలో ఈ ఎదుగుదల వృద్ధి బలమైన ఎంటర్‌ప్రైజ్ లను కలుపుకోవడం ద్వారా సాధ్యం కానుంది. హైదరాబాద్, వైజాగ్, విజయవాడ లోని ఐటీ పారిశ్రామిక క్లస్టర్‌లలో పెరుగుతున్న సైబర్ సంసిద్ధత ఈ ధోరణికి మరింత మద్దతు ఇస్తోంది.

పరిశ్రమ నివేదికలు గణాంకాల ప్రకారం, సైబర్ నేరాలలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ కలిపి భారతదేశంలో రెండవ స్థానంలో ఉన్నాయి. గత 2024లో రెండు రాష్ట్రాలు 6.2 మిలియన్లకు పైగా మాల్వేర్ గుర్తింపులు, 17,500 రాన్సమ్‌వేర్ సంఘటనలను చవి చూశాయి, డేటా ఉల్లంఘన సగటు ఖర్చు రూ.19.5 కోట్లకు చేరుకుంది. ఇవి అత్యధికంగా లక్ష్యంగా చేసుకున్న రంగాలలో దక్షిణ భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఫార్మాస్యూటికల్స్, ఐటి/ఐటిఇఎస్, బిఎఫ్ఎస్ఐ, తయారీ రంగాలు ఉన్నాయి

300 సిఎక్స్ఓల నుంచి వచ్చిన సేకరించిన మూల్యాంకనాల ఆధారంగా, టాటా ఏఐజీ దాని నాలెడ్జ్ భాగస్వామి డన్ %-% బ్రాడ్‌స్ట్రీట్ ఇండియాతో కలిసి చేసిన పరిశోధన నివేదిక ' హోరిజన్ వాచ్: ఎమర్జింగ్ రిస్క్ రిపోర్ట్' ప్రకారం...అత్యాధునిక సాంకేతిక పురోగతినే సరికొత్త ప్రమాదాలకు ప్రధాన చోదకంగా 83% వ్యాపారాలు భావిస్తున్నాయని తేల్చింది. ఈ సందర్భంగా టాటాఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ లైన్స్, నేషనల్ హెడ్ %-% ఫైనాన్షియల్ లైన్స్, నజ్మ్ బిల్గ్రామి మాట్లాడుతూ "సైబర్ ముప్పు విస్తృతి అత్యంత వేగంగా వృద్ధి చెందుతోంది, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ డిజిటల్‌గా బాగా చురుకైన ప్రాంతాలుగా ఉన్నాయి. అలాగే సైబర్ నేరాలకు కూడా అవి లక్ష్యంగా ఉన్నాయి. సైబర్ ఎడ్జ్‌తో, ఇక్కడి వ్యాపారాలు తమ రక్షణలను బలోపేతం చేసుకోవడానికి, వేగంగా స్పందించడానికి, చాకచక్యంగా కోలుకోవడానికి వీలు కల్పిస్తున్నాము. ఈ ఉత్పత్తి నష్టాలను భర్తీ చేయడానికి మాత్రమే కాకుండా, సంస్థలు నిజమైన సైబర్ స్థితిస్థాపకతను నిర్మించడంలో సహాయపడటానికి నిర్మించబడింది." అని చెప్పారు.

సైబర్ ఎడ్జ్ ఎండ్%-%టు%-%ఎండ్ ఆర్థిక కార్యాచరణ రక్షణను అందిస్తుంది ఫోరెన్సిక్ పరిశోధనలు, డేటా పునరుద్ధరణ, చట్టపరమైన మద్దతు, దోపిడీ నిర్వహణ వ్యాపార అంతరాయ నష్టాలను కవర్ చేస్తుంది.

## దిస్నగుల్‌వాలాస్ - భారతీయ చేతిపనుల కథలు చెప్పే బొమ్మలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: : కర్ణాటకలోని చన్నపట్న బొమ్మల కళను ఆధునికంగా మలుస్తున్న వర్ణం క్రాఫ్ట్ కలెక్టివ్ "ది స్నగుల్‌వాలాస్ - స్టోరీటెలర్స్ ఆఫ్ హ్యాండ్‌మేడ్ ఇండియా" పేరుతో ప్రత్యేక ప్రదర్శనను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా పర్యటించనున్న ఈ ప్రదర్శనలో కాశ్మీర్ నుండి కర్ణాటక వరకు భారతీయ చేతి పనులను బొమ్మల రూపంలో పరిచయం చేస్తున్నారు. స్నగుల్‌వాలాస్ కేవలం బొమ్మలు కాదు అవి భారతీయ కళా వారసత్వాన్ని చెప్పే కథకులు. స్నగుల్‌వాలాస్ %-% బొమ్మలకన్నా ఎక్కువ. స్నగుల్‌వాలా' అనేది కేవలం ఒక మృదువైన బొమ్మ మాత్రమే కాదు ం అది ప్రేమ, ఆప్యాయత, సౌకర్యం అనే భావాలను వ్యక్తపరచే చిహ్నం. "స్నాపీ" అనే మొసలి ప్రశాంత జలాల్లో విరామాన్ని ఇష్టపడే నది కాపరి, "డానాల్డ్" అనే కోడి ప్రతి రోజు కొత్త ఆరంభాన్ని గుర్తు చేసే స్నేహితుడు, "నెక్లెస్" అనే జిరాఫ్ ఫ్యాషన్ ప్రతీక... వంటి అనేక పాత్రలు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. భారతీయ వారసత్వానికి నూతన రూపం 200 ఏళ్ల చరిత్ర కలిగిన చన్నపట్న బొమ్మల కళ నుంచి పుట్టిన ఈ స్నగుల్‌వాలాస్, దేశంలోని కళాకారుల ప్రతిభను, ప్రాంతీయ రంగులను, సాంప్రదాయ రూపకల్పనలను కొత్త దృక్కోణంలో పరిచయం చేస్తాయి. ఇవి కేవలం బొమ్మలు కాదు ం భారతీయ వారసత్వాన్ని చెప్పే చిన్న కథకులు.

## గచ్చిబౌలిలో రెసోఫెస్ట్ 2025 సందడి

### - వేలాది విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక



బంజారాహిల్స్, మేజర్ న్యూస్: రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు, స్కూళ్లు సంయుక్తంగా నిర్వహించిన వార్షిక సాంస్కృతిక-విద్యా మహోత్సవం 'రెసోఫెస్ట్ 2025' గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో అద్భుతంగా ప్రారంభమైంది. హైద రాబాద్, తెలంగాణలోని 35 క్యాంపస్‌లకు చెందిన ఏడు వేల మంది విద్యార్థులు పాల్గొని ఉత్సా హపూర్వకంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ వేడుకకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎస్. కృష్ణ ఆదిత్య, బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ సీఈఓ డాక్టర్ జయతీర్థ్ జోషి, దర్శకుడు నాగ్ అశ్విన్, నటులు శర్వానంద్, కిరణ్ అబ్బవరం, ప్రియదర్శి, యాంకర్ సుమ, నటి ఆనంది హాజరయ్యారు. నృత్యం, సంగీతం, నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకోగా, అంతర్‌క్యాంపస్ పోటీల్లో విజేతలైన విద్యార్థులను సత్కరించారు. రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. పూర్ణచంద్రరావు కొత్తగా 16 రెసోనెన్స్ స్కూల్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

**IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE,RR DISTRICT AT: L.B.NAGAR**

O.S. No. 621 OF 2025.

Between:
1. Kosuru Rama Krishna Rao, S/o K. Ammaiah, Age 68 yrs, Occ: Retired Govt Employee., 2. K Praveen S/o Kosuru Rama Krishna Rao, Age 39 yrs, Occ: Pvt Employee, 3. K Prashanth, S/o Kosuru Rama Krishna Rao, Age 36 yrs, Occ: Pvt Employee,
All are residents of R/o #2-40/1A, Flat # 002, Ganga Vihar Apts , Sai Nagar, Back Side Petrol Bunk, Chaitanyapuri, R.R.Dist 500060 … Plaintiffs No. 1 to 3

AND

1. The Tahasildar, Saroor nagar Mandal, Ranga Reddy District.
2. All concerned …Defendants

To
All concerned

PUBLIC NOTICE

Whereas the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs ofLate Kosuru Seetha Ramamma who died Intestate on 23-04-2021, the above Plaintiffs are claiming that they are the legal heirs of the Late Kosuru Seetha Ramamma,and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 24/11/2025 at 10.30 AM, either in person are through by advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //

**P.INDIRA PRIYADARSHINI**
**K.SHYAM GOUD,**
ADVOCATE(S)
#101, Mytri Residency, Anmaghal Hayathnagar, Hayathnagar (M), R.R.District, Mob: 9848497673

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS COMPLEX AT HYDERABAD**

O.S. No. 4618of 2025

Between:
Smt. Goron Deepika Alias Poludass Deepika, W/o. Goron Alexander, D/o. Poludass Venkatayya Alias Poludass Venkataiah, Permanent resident of H.No. 2-2-23/22/A, D D Colony, SBH Street, Bagh Amberpet, Hyderabad-500013, Telangana State.… Plaintiff

And

1. Smt. Poludass Anusuya Alias Poludass Ansuya Devi, W/o. Poludass Venkatayya Alias Poludass Venkataiah, R/o. H.No. 2-2-23/22/A, D D Colony, SBH Street, Bagh Amberpet,Hyderabad-500013, Telangana State. 2. The Tahsildar, Amberpet Mandal, Near Police Line, Amberpet, Hyderabad - 500013, Telangana State.
3. All concerned …. Defendants

NOTICE

To
1. Smt. Poludass Anusuya Alias Poludass Ansuya Devi, W/o. Poludass Venkatayya Alias Poludass Venkataiah, R/o. H.No. 2-2-23/22/A, D D Colony, SBH Street, Bagh Amberpet,Hyderabad-500013, Telangana State.
2. All concerned.

Please take notice that the plaintiff herein hadfiled the above suit for declaration to declare that the plaintiff and the defendant No.1 are the only surviving Class-I Legal Heirs of deceased Sri. Poludass Venkatayya Alias Poludass Venkataiah and the above suit stands posted to 09.12.2025. That the Hon'ble Court was pleased to directthe plaintiff to publish the notice uponthe defendant No.1i.e., You herein and also upon the defendant No.3.If you or anybody has got any interest or objection for declaring the plaintiff and the defendant No.1 are the only surviving Class-I Legal Heirs of deceased Sri. Poludass Venkatayya Alias Poludass Venkataiah, shall appear before the above Hon'ble Court on 09.12.2025. at 10.30 a.m., either in person or through an advocate, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//

Sd/- M/s. **G. Randeep Raj**, Advocate& Associates, Plot No.12, Sripuri Colony, Kakaguda, Karkhana, Secunderabad-500 015,Telangana State. Cell No. 97050 99599

## తెలంగాణ ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ కొత్త బృంద సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గురువారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కొరెం, తెలంగాణ ఫోర్‌వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ కు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మరియు ఇతర సభ్యులను కలుసుకొని వారికి ఆయన హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఫోర్‌వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సలాహుద్దీన్ , ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

రెండు సంస్థల నాయకులు డ్రైవర్ల సంక్షేమం, హైర్ వెహికిల్స్ సేవల మెరుగుదల మరియు ప్రజా సేవల బలోపేతం కోసం పరస్పర సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. అధ్యక్షుడు: సయ్యద్ ఖలీద్ ప్రధాన కార్యదర్శి: మున్నావరుద్దీన్, ఉపాధ్యక్షుడు ఇతర సభ్యులుతెలంగాణ ఫోర్‌వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్.

## జూలై 2026లో గ్లోబల్ టెక్స్‌టైల్ మెగా ఈవెంట్ భారత్ టెక్స్ 2026




హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత్ టెక్స్ ట్రేడ్ ఫెడరేషన్ (బీటీటీఎఫ్ ) ఆధ్వర్యంలో 2026 జూలై 14 నుండి 17 వరకు న్యూఢిల్లీలోని ఐకానిక్ భారత్ మండపంలో దేశంలోని ప్రముఖ గ్లోబల్ టెక్స్‌టైల్స్, అపెరల్ ఈవెంట్ భారత్ టెక్స్ యొక్క మూడవ ఎడిషన్‌ను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. భారత్ టెక్స్ ట్రేడ్ ఫెడరేషన్ (బీటీటీఎఫ్ ) ప్రముఖ ఎగుమతి ప్రోత్సాహక మండలి (ఈపీసీలు), పరిశ్రమ సంఘాల కన్సార్టియం గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీటీటీఎఫ్ చైర్మన్ నరేన్ గోయెంకా ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎడిషన్ యొక్క విజన్, స్కేల్ మరియు ముఖ్య ముఖ్యాంశాలను వివరించారు. భారత్ టెక్స్ 2026 కోసం సన్నాహాలను అధికారికంగా ప్రారంభించిందన్నారు. భారత్ టెక్స్ యొక్క మొదటి 2 ఎడిషన్‌లు ఇప్పటికే భారతదేశ గ్లోబల్ మెగా టెక్స్‌టైల్స్ ఈవెంట్‌గా దాని స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాయని, గ్రేటర్ నోయిడాలోని భారత్ మండపం మరియు ఇండియా ఎక్స్‌పో సెంటర్, మార్ట్‌లో 2025 ఫిబ్రవరి 14 నుండి 17 వరకు జరిగిన భారత్ టెక్స్ రెండవ ఎడిషన్ అద్భుతమైన విజయాన్ని సాధించిందన్నారు. 2.2 మిల్లు చదరపు అడుగుల విస్తీర్ణంలో జరిగిన ఈ ఈవెంట్‌లో 5,000 కి పైగా ఎగ్జిబిటర్లు, 120కి పైగా దేశాల నుండి 6,000మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొన్నారని, 1,20,000 కంటే ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించారన్నారు. 80కి పైగా నాలెడ్జ్ సెషన్‌లు, 8,000 కి పైగా బీ2బీ / బీ2జీ సమావేశాలు మరియు ఉన్నత స్థాయి పాలసీ డైలాగ్‌లతో, ఎడిషన్ యూఎస్డీ 2.5 బిలియన్లు మరియు రూ. 2,100 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి కట్టుబాట్లు అంచనా వేయబడిన ఎగుమతి అవకాశాలను సృష్టించిందన్నారు. భారత్ టెక్స్ 2024, 2025 యొక్క అద్భుతమైన విజయంతో, రాబోయే 2026 ఎడిషన్ టెక్స్‌టైల్ వాల్యూ చైన్ కోసం భారతదేశం యొక్క ఏకీకృత ప్రదర్శనగా ప్లాట్‌ఫామ్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. విజన్ ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ నుండి ఫ్యాషన్, ఫ్యాషన్ నుండి ఫారిన్ టెక్స్‌టైల్ వాల్యూ చైన్‌లోని ప్రతి లింక్‌ను ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుందన్నారు. ఇది "సంస్కరణ, పనితీరు, పరివర్తన మరియు సమాచారం" యొక్క విస్తృత పాలనా తత్వానికి అనుగుణంగా ఉంటుంది, ఇది భారతదేశ వస్త్ర పర్యావరణ వ్యవస్థ ఆవిష్కరణ, కలుపుగోలుత, స్థిరత్వం వైపు ఎలా పురోగమిస్తుందో చూపిస్తుందన్నారు. ప్రపంచంలోని ప్రముఖ వస్త్ర తయారీదారులు, కొనుగోలుదారులు, పరిశ్రమ దార్శనికులను ఒకే పైకప్పు క్రింద ఏకం చేయనున్న భారత్ టెక్స్ 2026 ఈ రకమైన అతిపెద్ద సమావేశాలలో ఒకటిగా నిలుస్తుందని చెప్పారు.

## ఐక్యతతో అక్రమ ఎన్నికలను అడ్డుకున్న హిల్ కౌంటీ విల్లాస్ నివాసితులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నివాసితుల ఐక్యతతో హిల్ కౌంటీ విల్లాస్‌లో జరగబోయే అక్రమ ఎన్నికలు విజయవంతంగా నిలిపివేయబడ్డాయి. హిల్ కౌంటీ విల్లాస్ నివాసితులు ఒకటిగా నిలబడి, మైనారిటీ బోర్డు సభ్యులచే నిర్వహించబడుతున్న అక్రమ ఎన్నికల ప్రక్రియను గురువారం శాంతియుతంగా అడ్డుకున్నారు. 12 మంది బోర్డు సభ్యుల మధ్య ఉన్న అంతర్గత విభేదాల కారణంగా, 16 అక్టోబర్ 2025న డీసీఓ ఆదేశాల మేరకు సొసైటీ బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ చేయబడింది. దీంతో నీటి సరఫరా, విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు వంటి సేవలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అక్టోబర్ 19న జరిగిన జీబీఎంలో, 95శాతం మంది సభ్యులు పూర్తి బోర్డును రద్దు చేసి, 12 పోస్టులకూ కొత్త ఎన్నికలు జరపాలని తీర్మానం చేశారు. అయితే కొందరు మైనారిటీ సభ్యులు ఒక రిటైర్డ్ వ్యక్తి ద్వారా అనధికార ఎలక్షన్ నోటీసు జారీ చేయించి, కేవలం కొన్ని ఖాళీ పోస్టులకే ఎన్నికలు జరపాలని ప్రయత్నించారు. డీసీఓ నియమించిన విచారణాధికారి 90 మందికిపైగా రెసిడెంట్స్ అభిప్రాయాలు సేకరించి, 12 పోస్టులకే ఎన్నికలు జరపడం సరైన నిర్ణయం అని సూచించినప్పటికీ, అధికారుల నుండి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో గురువారం ఎలక్షన్ ఆఫీసర్ నామినేషన్లు స్వీకరించేందుకు రాగానే, నివాసితులు శాంతియుతంగా నిరసన తెలిపారు. పోలీస్, మీడియా సమక్షంలో ప్రశ్నలు ఎదుర్కొన్న ఎలక్షన్ ఆఫీసర్ ఎన్నికలను కొనసాగించలేకపోయాడు. ఈ అక్రమ ప్రక్రియను అడ్డుకోకపోతే రాష్ట్రంలోని ఇతర సమాజాలకు కూడా ఇదే ప్రమాదం ఎదురయ్యేదని ఇది హిల్ కౌంటీ వాసులు పేర్కొన్నారు. సొసైటీ సక్రమంగా నడవడానికి అన్ని 12 పోస్టులకూ కొత్త ఎన్నికలు నిర్వహించాలని నివాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనుమాలు శ్రీనివాస్, శివ ప్రసాద్. పి., ధర్మ నందపాల్, డాక్టర్ సునీల్, డాక్టర్ స్వప్న, డాక్టర్ ధీరజ్, మారెళ్ల ప్రవీణ్, జ్యోత్స్న, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని అడ్డుకున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ :చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 127 రంగారెడ్డి నగర్ డివిజన్ నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన ఇక్బాల్ ఖాన్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లికి చెందిన పి. శంకర్ ల ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఇక్బాల్ ఖాన్ కు రూ.1,25,000, పి.శంకర్ కు రూ.2,50,000 ఎల్వోసీ చెక్కులను గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక నేతలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డివిజన్ నాయకులు కార్తీక్ గౌడ్, షకీల్, బాలు నేత, తేజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ పోలీసులు ఎవరి కోసం పని చేస్తున్నారో సమాధానం చెప్పాలి : బోర్గి సంజీవ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అభివృద్ధి పనులు చేయమని అడిగిన సొంత పార్టీ నాయకుల మీదే అక్రమ కేసులు బనయించడం ఏమిటి అని దీనికి సమాధానం చెప్పి తీరాలని తెలంగాణ పోలీస్ ఉద్యమకారుడు బోర్గీ సంజీవ్ జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావుని ప్రశ్నించారు. ఖైరతాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జుక్కల్ మండల్ వజర్ కండి గ్రామానికి చెందిన సొంత పార్టీ కార్యకర్తలైన మాలి పాటిల్,మనోజ్ పాటిల్ లపై బిచ్కుంద మున్సిపాలిటీకి చెందిన సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యేని దూషించారని జుక్కల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎలాంటి విచారణ లేకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించడం జుక్కల్ పోలీసులు రాజకీయ ఒత్తిడితో అధికార దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆరోపించారు. ఇప్పటివరకు ఇలాగే దాదాపు 12 మంది యువకులపై అక్రమ కేసులు బనాయించడంపై జిల్లా ఎస్పీని ప్రశ్నించగా త్వరితగతిన విచారణ చేయమని ఆదేశించినా ఇప్పటివరకు చర్యలు లేకపోవడం రాజకీయ ఒత్తిడిని బహిర్గతం చేస్తుందని అన్నారు. ఇలాంటి అన్యాయాలపై తాను హైకోర్టు,సుప్రీంకోర్టులలో రిట్ పిటిషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

## మన సంస్కృతిని పరిరక్షించుకోవాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మన ఆచారాలు, సంప్రదాయాలు సంస్కృతిలో భాగమని, ఈ సంస్కృతి కి మూలరూపమైన జానపద విజ్ఞాన పరిరక్షణకు నిరంతరం కృషి సాగాలని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రచురించిన జానపద విజ్ఞానం-పరిరక్షణ గ్రంథావిష్కరణ సభ గురువారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈనాడు ఆచార వ్యవహారాలకు, సంప్రదాయాలకు ఆదరణ లభించడం లేదని అన్నారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ఆచారాలు, సంప్రదాయాలు, నమ్మకాలు అత్యంత ప్రాధాన్యం వహిస్తాయని, వాటిని అంతరించిపోకుండా చూసుకోవాలని సూచించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలంగాణ 33 జిల్లాల చరిత్ర సంస్కృతి సంపుటాలు వెలువరిస్తున్నామని, బాలల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జానపద సాహిత్య పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ వసుంధరా రెడ్డి, ఉపాధ్యక్షులు ఆచార్య పాకనాటి జ్యోతి ప్రసంగించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోన్యాసం చేశారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ సిల్మా నాయక్ సమన్వయం చేశారు.



చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ ను చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి ,సరిత ,సిల్వర్ ,యాదమ్మ, అలివేలు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్


# మౌలాలిలో రోడ్ల మరమ్మతు చేయకపోతే ఆందోళనలు తప్పవు

### కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలిలో రోడ్ల మరమ్మత్తు చేయాలని డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ కోరారు.గురువారం ఆమె, మల్కాజిగిరి సర్కి ల్ కార్యాలయంలో ఉప కమిషనర్ జకియా సుల్తానాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మౌలాలి డివి జన్ లో ప్రధాన రహదారులు అన్ని పెద్ద పెద్ద గుంతలు పడి అత్యంత అధ్వాన్నంగా మారా యని, తాను పలు మార్లు ఈ సమస్యలను విన్నవించినా సంబంధిత అధికారులు పెడ చెవిన పెడుతున్నారని విమర్శించారు. ఇక నైనా డీసీ జకియా సల్తానా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేని పక్షంలో వివిధ కాలనీల ప్రజల నుంచి అతి త్వరలోనే పెద్ద ఎత్తున నిరసనను ఎదుర్కో వాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. దీన్ దయాళ్ నగర్ లో అభివృద్ధి పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని, వెంటనే సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పోరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాళ్ నగ ర్ కాలనీ వాసి, బిజెపి సీనియర్ నాయకుడు వాసుదేవరావు, రాజమౌళి, సంతోష్ నగర్, ఫాతిమా, భాష, శ్రీనివాస్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వము – జీవనము



▸ ఆకాశపు అంచున మాతృత్వపు రూపం, ▸ ప్రేమ, శ్రమే ఆమె బతుకకు తొలి ధైర్యం ▸ బరువు మోసినా, బిడ్డను మోసినా అది ఓ త్యాగం ▸ ఆమె అడుగుల సవ్వడే భవిష్యత్తు రాగం.

▸ సిహెచ్.వి.ఆర్.కె. మూర్తి
– వనస్థలిపురం

మేజర్‌న్యూస్, వనస్థలిపురం

# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

### వియెన్ డాంగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు వారాల కార్యశాల నిర్వహణ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హొచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్ %-% చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి' అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు. రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడానికి, ప్రయోగాలు చేయడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు. కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా వస్తాయో యువకులు గ్రహించినప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు. 'నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నించడానికి, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం, వాతావరణం ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది' అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు. వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు. దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో, డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యా భాగస్వామ్యాలను పెంపొందించడంలో, విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నాలు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.

## సిఐటియు జిల్లా కమిటి సభ్యులుగా చింతపల్లి కృష్ణయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులుగా చింతపల్లి కృష్ణయ్య ఎన్నికయ్యారు. హయత్‌నగర్ సర్కిల్ మండల కన్వీనర్‌గా పని చేసిన చింతపల్లి కృష్ణయ్య జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నికయిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం కొనసాగించాంచాలని మహాసభ పిలుపునిచ్చిందన్నారు. హయత్‌నగర్ సర్కిల్‌లోని ఆటోనగర్ ప్రాంతంలో ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పని చేసే కార్మికులకు ఈఎస్‌ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించడం లేదని ప్రతి కార్మికునికి ఈఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఐలాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బూట్లు, సాక్స్‌లు, గ్లౌజులు ఇవ్వడం లేదని, కార్మికులకు కాంట్రాక్టర్ సరిగా వేతనాలు చెల్లించడం లేదని, నాలుగు నెలలుగా వారికి ఈఎస్ఐ చెల్లించలేదని, వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుందర్‌రావు, ఐలా అధ్యక్ష, కార్యదర్శులు సుబద్ర, సుగుణ, టిసిఐ అధ్యక్షులు దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లి రవికాంత్‌కు నానీ కవితా సంపుటి పురస్కారం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: పెళ్లకూరు జమున జాతీయ స్మారక నానీ కవితా సంపుటి అవార్డు 2024 యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, కవి, రచయిత కంచనపల్లి రవి కాంత్ కు దక్కింది. 2024 సంవత్సరానికి గాను ఈ పోటీకి 15 నానీ కవితాసంపుటాలు రాగా అందులో కంచనపల్లి రవికాంత్ నానీ సంపుటి "నానీకిరణాలు" ఎంపికయిందని, అవార్డు ప్రధానం ఈ నెలలో నెల్లూరు జిల్లా కేంద్రం లో జరుగుతుందని నిర్వాహకులు పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి అవ్వారు శ్రీధర్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా కంచనపల్లి రవికాంత్ విలేఖరులతో మాట్లాడుతూ" నేను రాసిన తొలి నానీ కవితా సంపుటి కి జాతీయ స్థాయి అవార్డు రావడం చాలా ఆనందంగాఉంది, నన్ను ప్రోత్సహించిన ఆత్మీయులందరికి ప్రేమ పూర్వక ధన్యవాదాలు " అని ఆనందం వ్యక్తం చేసారు.అవార్డు పొందిన రవికాంత్ ను తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ వైస్ ఛాన్సెలర్ ఆచార్య డా.ఎన్. గోపి, ఆర్ట్స్ కళాశాల,ఉస్మానియా విశ్వ విద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్. రఘు,మధురకవి పద్మశ్రీ కూరెళ్ల విఠలా చారి, జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీ శ్యామ్ ప్రసాద్ లాల్ యాదాద్రి జి.ర.సం అధ్యక్షులు డా. పోరెడ్డి రంగయ్య, జిల్లా విద్యా శాఖాధికారి కె. సత్యనారాయణ, మండలవిద్యాధికారి శ్రీ గోలి శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి మరియు మండల ఉపాధ్యాయులు,మహ్మదాబాద్ గ్రామ పెద్దలు కంచనపల్లి రవికాంత్ ను అభినందించారు.

## గురు స్వామి వక్కలంక ఇంట అయ్యప్ప పూజ

### భక్త పరవశంతో మారు మోగిన స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : అయ్యప్ప నామ స్మరణంతో గురు స్వామి వక్కలంక శ్రీనివాస్ రావు ఇంత పండగ వాతావరణం నెలకొంది. తన 42 వ సంవత్సర దీక్ష సందర్భంగా స్వగృహములో అయ్యప్ప పడి పూజని జరిపించారు. సీనియర్ గురుస్వాములైన. పాపిరెడ్డి, సత్య ప్రియ, బంధ కవి రమణ, శంఖం నాగేష్ గురుస్వాములు ఒకే చోట కలవడం అందరినీ ఆనందపరచింది. బ్రహ్మశ్రీ సత్య ప్రియ గురుస్వామి పూజ కార్యక్రమం నిర్వహించగా, రమణ గురుస్వామి అయ్యప్ప కీర్తనలు ఆలపించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో శంఖ నాదం తో గుర్తింపు పొందిన గంటి నగేష్ గురుస్వామి తన శాఖ నాదం తో ఒక ఆధ్యాత్మిక ఒరవడిని తీసుకువచ్చారు. వక్కలంక కుమారుడు స్వరూప్ రాజ్ స్వామి కుమార్తె జన్మదినం సందర్భంగా చిరంజీవి శ్రీఖా ని గురుస్వాములు అందరూ ఆశీర్వదించారు. పడి పూజలో స్థానిక సరూర్ నగర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోయిన శంకర్ యాదవ్, గురుస్వాములు శర్మ, సూర్యనారాయణ, నాయకి విజయ్ కుమార్, రాజా స్వామి, హర్షిత్, గోవింద్, ఋషి, నెప్పాలి శశిధర్, వన్నాడీ శ్రీనివాస్, అరవింద్, తదితర స్వాములు ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్ లో డ్రైనేజీ సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నానని స్థానిక కార్పొ రేటర్ శ్రవణ్ తెలిపారు. గురువారం ఆయన ఓల్డ్ నేరేడ్ మెట్ లో పర్యటించారు. ఈ సంద ర్భంగా రోడ్ల పైన డ్రైనేజీ లీకేజీలు అధికంగా ఉన్నాయని, దీంతో మురుగు నీరు రోడ్లపై పారుతుందని ఈ సమస్యను పరిష్కరించా లని మూడుగుళ్ళ దేవాలయ కమిటీ సభ్య లు, స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనికి వెంట నే స్పందించిన కార్పొరేటర్, వాటర్ వర్క్స్ డిజిఎం రాజుతో మాట్లాడి, డ్రైనేజీ మరమ్మ త్తు చేయించారు. అనంతరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ఓల్డ్ నేరేడ్ మెట్ లో పలు చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశామని, మరిన్ని పనులకు ప్రతిపా దనలు పంపామని తెలిపారు.వాటర్ వర్క్స్ అధికారులు నిధులు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు.

## కార్తీక మాస దీపోత్సవం సందర్భంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస దీపోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వారి ఆధ్వర్యంలో పల్లకి సేవ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసంలో కుత్బుల్లాపూర్ గ్రామవాసులే గాక, చుట్టుపక్కల కాలనీల, బస్తీల ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో రోజు ఉదయం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి విచ్చేసి పరమశివునికి జరిగే అభిషేక పూజా కార్యక్రమాలలో పాల్గొంటుంటారని అన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరిని ఆ బోలా శంకరుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, ముఖ్య అర్చకులు తిరుమల కృష్ణ చైతన్య, అర్చకులు రామానుజాచార్యులు, నేరెళ్ల మోహనాచార్యులు, హరిప్రసాద చార్యులు, నందు స్వామి, రాఘవాచార్యులు, మనోహర్ శాస్త్రి, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘు రాములు గౌడ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, కుంట వేణు ముదిరాజ్, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, వారి కుటుంబ సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రాణధార– కథానిక సంపుటి ఆవిష్కరణలో కూర చిదంబరం డా. పిల్లల మర్రి రాములు డా. రాధాశ్రీ
బండారు పల్లి పాల్గొన్నారు.1993లో 43 వయస్సు నుండి రాస్తున్నట్లు జనార్ధన్ పేర్కొన్నారు.ముంబై జీవితాన్ని పాజిటివ్ గా ఎక్కువ కథలు రాసానని తెలిపారు.తెలంగాణ పల్లెలపై కథలు రాసామన్నారు.


## నకిలీ రూ.500ల నోట్లను తయారు చేస్తున్న నిందితులను అరెస్టు చేసిన మెహిదీపట్నం–సౌత్‌వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మెహిదీపట్నం పోలీసులు,సౌత్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నకిలీ ఐదు వందల నోట్లను తయారుచేస్తున్న ఘరానా ముఠాను అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.75 లక్షల నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను గురువారం మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌లో సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి.ఎక్బాల్ సిద్దిఖీ,సౌత్ వెస్ట్ జోన్ అదనపు డి.సి.పి. కృష్ణగౌడ్, ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. కిషన్‌కుమార్‌లు ప్రత్యేకంగా ,మెహిదీపట్నం ఇన్‌స్పెక్టర్ ఎస్.మల్లేష్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. సంతోష్‌కుమార్, డి.ఐ.ఎన్. రాంబాబుల తోకల్సి పూర్తి వివరాలను వెల్లడించారు. కస్తూరి రమేష్ బాబు (35),అబ్దుల్ వహీద్ (21),మహ్మద్ అబ్దుల్ ఖాదర్ (21),మహ్మద్ సోహెల్ (21),మహ్మద్ ఫహద్ (23),షేక్ ఇమ్రాన్ (23),ఓమర్ ఖాన్ (23),సయ్యద్ అల్తామాష్ అహ్మద్ (21)లుకల్సి గుట్టు చప్పుడు కాకుండా నకిలీ రూ.500ల నోట్లను తయారు చేస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, సౌత్‌వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్,మెహిదీపట్నం పోలీసులు సంయుక్తంగా ఫస్ట్ ల్యాన్సర్



ఈద్గా గ్రౌండ్ ప్రాంతంలో దాడులు నిర్వహించి,8మంది నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.4.75 లక్షల నకిలీ నోట్లు,ఓ మారుతి కారు,హోండా,సుజుకి,తొమ్మిది ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వారు చెప్పారు. ఈ దాడి కేసులో ఎస్.ఐ. ఎన్. ప్రీతిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మయూరి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ ఉప్పలపాటి




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను స్వయంగా కాలనీలో పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు. కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీ అధ్యక్షుడు కె రామరాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్ రెడ్డి, రమణా రెడ్డి, రామిరెడ్డి, రఘురామ రాజు, నాగరాజు, శ్రీనివాసరావు, నరేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్స్ పొంగిపొర్లకుండా చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ , మేజర్ న్యూస్ ప్రతినిధి : గ్రీన్ పార్క్ కాలనీ రోడ్డు నెంబర్ 1లో ఎస్.ఎన్.డీ.పీ. నాళా ద్వారా వరదనీటి ప్రవాహం కాలనీ లో డ్రైన్స్ పొంగిపొర్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబధిత అధికారులను ఆదేశించారు. దానిలో భాగంగా గురువారం గ్రీన్ పార్క్ కాలనీ లో జరుగుతున్న పనులను కాలనీ వాసులు అధికారులచే కలిసి పరిశీలించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకుని పనులు వేగవంతం చేయాలని అన్నారు. అలాగే ప్రస్తుత ప్రవాహమును అంచనా వేసుకుని కొంత భాగం చెరువులోకి వెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రోడ్డు నెంబర్ 17 లో చెప్పట్టే చర్యల్లో భాగంగా చెరువు లెవెల్స్ కు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని, నాలాల్లో పేరుకుపోయిన సీల్ట్ తీయడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కార్తిక్, కాలనీ అధ్యక్షులు జగన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ నాయకులు తిలక్ రావు, మధు సాగర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నూతన వధూవరులు భార్య భర్తలుగా ఒకరినొకరు అర్థం చేసుకుని అన్యోన్యంగా దాంపత్యం జీవితాన్ని సాగించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం

**ముందస్తుగా గుర్తించడం వల్ల అవయవాలు ప్రాణాలను కాపాడవచ్చు**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గుండె, మూత్రపిండాలు, కళ్లు, నరాలు, పాదాలు వంటి అవయవాలను మధుమేహం మెల్లగా దెబ్బతీస్తుందని కేర్ హాస్పిటల్స్ డాక్టర్లు హెచ్చరించారు. మధుమేహం వల్ల కలిగే ఇలాంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, వాటిని ముందుగానే గుర్తించడం ఎంత అవసరమో నొక్కి చెబుతోంది. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ థీమ్ %–% "జీవిత దశలలో మధుమేహం", మధుమేహ నియంత్రణ అనేది ఒకసారి చేసే పని కాదని, అది జీవితాంతం క్రమం తప్పని సంరక్షణ, క్రమశిక్షణతో సాగించే ప్రయాణమని గుర్తు చేస్తుంది.

అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య తాజా నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 589 మిలియన్ల మంది పెద్దలు ు అంటే తొమ్మిది మందిలో ఒకరు ు మధుమేహంతో బాధపడుతున్నారు. భారతదేశంలో కూడా నిశ్చల జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లోపం వంటి కారణాల వల్ల ఈ వ్యాధి వేగంగా పెరుగుతోంది. నాంపల్లి కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ – జనరల్ మెడిసిన్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎం. ఎ. ముక్సిత్ క్వాద్రి మాట్లాడుతూ, "డయాబెటిస్ అనేది కేవలం రక్తంలో చక్కెర పెరగడం మాత్రమే కాదు, ఇది శరీరం లోని ప్రతి అవయవ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే కాలక్రమేణా గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, కంటి చూపు తగ్గడం, నరాల సమస్యలు, పాదాల గాయాలు వంటి సమస్యలు తలెత్తుతాయి.



కానీ ముందస్తు పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా ఈ సమస్యలను చాలా వరకు నివారించవచ్చు" అని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నవారికి కూడా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చాలా అవసరం. ఎందుకంటే, లక్షణాలు బయటపడే సమయానికి శరీరంలో లోపల నష్టం మొదలై ఉండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా 35 ఏళ్లు దాటిన వారు, కుటుంబంలో వ్యాధుల చరిత్ర ఉన్నవారు లేదా ఊబకాయం ఉన్నవారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలి" అని డాక్టర్ క్వాద్రి సూచించారు. మధుమేహం నియంత్రణలో లేకపోతే అది నిశ్శబ్దంగా శరీరంలోని అనేక అవయవాలను దెబ్బతీస్తుంది.

# ట్రాన్స్ కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా కమ్మిలి సునీత నియామకం




కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ట్రాన్స్ కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా కూకట్ పల్లి సర్కిల్ అడ్డగుట్టకు చెందిన కమ్మిలి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.సాయిబాబా నుంచి సునీత నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా, ట్రాన్స్ కో ప్రెసిడెంట్ ఎం.తులసీరాం, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు, అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం, సెక్రటరీ ఎన్.బాలకృష్ణకు సునీత కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని విధ్యుత్ కార్మికుల పక్షాన న్యాయమైన సమస్యలపై గళమెత్తి పోరాడటానికి గ్రేడ్ వన్ ఆర్టిజన్ గా మెట్రో వెస్ట్ సర్కిల్లో ఎస్.ఈ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తోన్న కమ్మిలి సునీతను 1104 యూనియన్ తరుపున ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, కార్మికుల తరుపున సంస్థ అభివృద్ధికి, ఉధ్యోగుల సంక్షేమం కోసం దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్టిసన్ సమస్యలపై పోరాటం చేస్తానని సునీత ప్రకటించారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం - ఆలస్యం కాకముందే జాగ్రత్త పడదాం!

### డా. హరిణి రెడ్డి సీనియర్ కన్సల్టెంట్ ఫీజిషన్ అండ్ డయాబెటాలజిస్ట్ అపోలో హాస్పిటల్ (డిఆర్డిఓ )

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిపుణులు యువతలో వేగంగా పెరుగుతున్న టైప్%-%2 మధుమేహం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు వృద్ధుల వ్యాధిగా భావించిన ఈ సమస్య ఇప్పుడు యువకులు, టీనేజర్లు, పిల్లల్లో కూడా కనిపిస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు."ఇప్పుడు మధుమేహం వృదలకు పరిమితం కాకుండా యువతలో ,పిల్లల్లో కూడా ఈ వ్యాధి గుర్తించబడుతోంది," అని ం డా. హరిని రెడ్డి సీనియర్ కన్సల్టెంట్ ఫీజిషన్ అండ్ డయాబెటాలజిస్ట్ అపోలో హాస్పిటల్ (డి ఆర్ డి ఓ ) తెలిపారు.

మధుమేహం పెరుగడానికి ప్రధాన కారణాలు వ్యాయామం లోపం, అహారపు అలవాట్లు మారడం, సరైన నిద్ర లేకపోవడం, ధూమపానం, కాలుష్యం, మానసిక ఒత్తిడి, కుటుంబ చరిత్ర, ఊబకాయం వంటివి అని ఆయన వివరించారు.

తెలియకుండానే మధుమేహం! చాలామందికి తాము మధుమేహంతో ఉన్నారన్న విషయం తెలియదు. కంటి చూపు తగ్గడం, మూత్రపిండాలు దెబ్బతినడం, గుండె సమస్యలు, కాళ్లలో నరాల బలహీనత వంటి సమస్యలు వచ్చిన తర్వాతే తెలుస్తోందని డాక్టర్ పేర్కొన్నారు.

జాగ్రత్తలు %-% చక్కెరపై చెక్ పెట్టండి : అయితే, మధుమేహం నివారించడానికి సరైన జీవనశైలితో బ్రతకడం చాల ముఖ్యమని డాక్టర్ గారు తెలిపారు. రోజుకు కనీసం 30 నిమిషాలు నడవాలి. చక్కెరల పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్, తరచుగా స్నాక్స్ తీసుకోవడం మానేయాలి. కూరగాయలు, పండ్లు, మిల్లెట్లు, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.

సరైన నిద్ర, మానసిక ప్రశాంతత కూడా రక్త చక్కెర నియంత్రణలో కీలకం.

30 ఏళ్లు దాటినవారు లేదా కుటుంబంలో మధుమేహ చరిత్ర ఉన్నవారు ప్రతి సంవత్సరం ఒకసారి రక్త చక్కెర పరీక్ష చేయించుకోవాలి.



"సకాలంలో గుర్తించి చికిత్స పొందితే, మధుమేహంతో వచ్చే 90 శాతం సమస్యలను నివారించవచ్చు," అని డా. హరిణి రెడ్డి టి స్పష్టం చేశారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : మధుమేహం జీవితం ముగిసినట్లు కాదు," అని ఆవిడా అన్నారు. "ఈ ప్రపంచ మధుమేహ దినోత్సవం మనందరికీ హెచ్చరికగా, ఆరోగ్యవంతమైన జీవనానికి ఆహ్వానంగా ఉండాలి."

ఈ సంవత్సరం మధుమేహ దినోత్సవం థీమ్ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సమన్వయంగా చూసుకోవాలనే సందేశం ఇస్తోందిని తెలిపారు.

"మనం ఎక్కువ కదలాలి, మెరుగైన ఆహారం తీసుకోవాలి, ఆరోగ్యాన్ని మన చేతుల్లోకి తీసుకోవాలి," డాక్టర్ హరిని రెడ్డి పిలుపునిచ్చారు.

## 'ప్రాణధార' కథానిక సంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ అంబల్ల జనార్ధన్ రచించిన 'ప్రాణధార' కథానిక సంపుటి ఆవిష్కరణ మహోత్సవం త్యాగరాయగానసభలో నిర్వహించారు.కూర చిదంబరం(కీర్తిపురస్కార గ్రహీత, సభాధ్యక్షులు), పిల్లలమర్రి రాములు (తెలుగు శాఖ అధ్యక్షులు ,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ),గానసభ అధ్యక్షుడు కళావీఎస్ జనార్ధనమూర్తి, కవి డాక్టర్ రాధాశ్రీ -అతిథులుగా హాజరయ్యారు.'మానస'అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు, ఉపాధ్యక్షులు డా.లలిత వాణి, కార్యదర్శి రఘుశ్రీ, సమావేశ కర్త కోకా భవాని-ఈవేడుకను నిర్వహించారు.. కవి రఘుశ్రీ వేదకను సమన్వయం చేసారు.

## 'మన్యం కొండ హనుమద్దాసు' పద్యనాటకం ప్రదర్శన!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రామేశ్వరం (షాద్‌నగర్) దక్షిణోత్తర రామ లింగేశ్వర ఆలయంలో ఈనెల 5న తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్‌కార్పొరేషన్ సౌజన్యంతో పాలమూరు కళావిపంచి (హైదరాబాద్) మన్యం కొండ హనుమద్దాసు-పౌరాణిక పద్యనాటకంను ప్రదర్శించారు.గుంపుల సుందర్శన్ నాటకానికి దర్శకత్వం వహించారు.హనుమద్దాసు కీర్తనలను అద్భుతంగా గానం చేసారు. పురుషోత్తమాచారి (వెంకటేశ్వరుడు)సురభివెంగమాంబ(పద్మావతి)నారాయణస్వా(వెంకయ్య),సురభి జ్యోతి(కృష్ణమాంబ), రమేశ్‌చారి (రామయోగి), హాస్యనటులుగా-టి.రాము, గణేష్ చక్కగా అభినయించారు. ఈమేరకు ఈ వివరాలను గుంపుల సుందర్శన్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# 17న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ'

### దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయండి : ఎమ్మార్పీఎస్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 17వ తేదీన తలపెట్టిన 'చలో ఢిల్లీ - దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన'కు భారీగా దళితులు తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకు డు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్ ఛార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయ కుడు మేడ్చల్ జిల్లా ఎంఎస్ పి అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగలు పిలుపు నిచ్చారు. గురువారం మల్కాజిగిరి జీహె చ్ఎంసి కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులతో కలిసి నవంబర్ 17న ఢిల్లీలో జరిగే దళితుల ఆత్మగౌరా ప్రదర్శనకు సంబంధించిన కరపత్రా లను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజేఐ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే,దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నిం చారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడియత్నానికి నిరసనగా ఈ నెల 17న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ చుంచు అశోక్, ఎండబ్ల్యూ జేయు జాతీయ నాయకులు యాతాకుల అశోక్, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, మనోహర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విజ యరావు మాదిగ,.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు పంగ ప్రణయ్ మాదిగ, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంజి మాదిగ, బండారి సాయి, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాడుదాం

### బిసిల ధర్మ పోరాట దీక్షలో కౌలె జగన్నాథం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిల హక్కుల సాధనలో భాగంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు బిసిలందరం ఏకతాటిపై నిలిచి రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వర్మ మహాసభ తెలంగాణ రాష్ట అధ్యక్షులు, విశ్వకర్మ బిసి జెఎసి కో కన్వీనర్ కౌలె జగన్నాదం అన్నారు. రిజర్వేషన్ల ఆవ శ్యకతపై అన్ని వర్గాలలో చైతన్యం నింపి ప్రజా ఉద్యమంగా బిసి ఉద్యమాన్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌తో బిసి జెఎసి ఆధ్వర్యలో బిసిల ధర్మ పోరాట దీక్ష గురువారం ఇందిరాపార్క్ వద్ద జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కౌలె జగన్నాదం మాట్లాడుతూ రిజర్వేషన్లు ఉద్యమం లో విధ్యార్ధులు, యువత, టీచర్లు, డాక్టర్లు, లాయర్లు, ఇలా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం బిసిలంతా రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. ఈ దీక్షా కార్యక్రమంలో కర్ణకంటి నరసింహాచారి, సుంకపు సత్య నారాయణ, నరసింహాచారి, సుజాతచారి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ థీమ్ పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీలో జరుగుతున్న ఉమెన్స్ థీమ్ పార్క్ పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే మహిళలకు ఈ పార్క్ అందుబాటులోకి వచ్చే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కవలం మహిళల కోసం ఈ పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబందిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్, ఇంజనీరింగ్ విభాగం వర్క్స ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో గురువారం జరిగిన పలు వివాహ శుభకార్య క్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వ దించారు. నూతన వధూవరులు సుఖశాం తులతో, ఆనందమయ జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ, ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో నాయకులు మోనార్ భాగ్యా నంద్ రావు, బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, అమీ నుద్దీన్, వంశీ ముదిరాజ్,మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కురుమూర్తి స్వామి వారి సేవలో స్పీకర్ ప్రసాద్, అనిల్ కుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : కురుమూర్తి స్వామి ఆశీస్సులు ప్రజా ప్రభుత్వం పై ఉండాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బ్రహ్మోత్సవం సందర్భంగా స్పీకర్ తో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో ఆ భగవంతుడు ముఖ్యమంత్రి, ప్రజా ప్రభుత్వం కి శక్తి ప్రసాదించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు రెండోసారి అధికారంలోకి రావాలని కోరినట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం కు విచ్చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్ లను టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ నివాసంలో స్థానిక ఎంఎల్ఏ జీఎంఆర్ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మేఘ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మదిలో కోటి దీపాలు వెలిగించి..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నవంబర్ 1న ప్రారంభమైన కోటి దీపోత్సవం నవంబర్ 13 తో ముగిసింది.ఆశేష జనవాహినితో ఎన్ టీ ఆర్ స్టేడియం నిండిపోయింది ప్రతిరోజూ.భక్తి చైతన్యాన్ని శివ తత్వాన్ని భక్తులకు పరిచయం చేయడంలో వేడుకలు విజయం సాధించాయి.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను చేస్తామని హామీ ఇవ్వడం నిర్వాహకులకు కోటి సంబరాలను తెచ్చిపెట్టింది!! పెద్ద ఆధ్యాత్మిక వేడుక ముగిసింది మదిలో కోటి ఆశా దీపాలను వెలిగించి..!!

# దేవాలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో పార్క్, దేవాలయాభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ 11వ బ్లాక్ ఇళ్ల సముదాయాల వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని ఖాళీ స్థలంలో పార్కు నిర్మాణంతో పాటు దేవాలయాన్ని నిర్మింప చేయాలని స్థానికులు కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ లోని అనేక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతులను కల్పించామన్నారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు పార్కు నిర్మాణంతోపాటు, దేవాలయాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ 11వ బ్లాక్ అధ్యక్షులు వినోద్ నాయక్, కమిటీ సభ్యులు రాజు, చాంద్, గౌస్, గజేంద్ర, జావిద్, మిథున్, దీపిక, సునీత తదితరులు పాల్గొన్నారు.



# కారణజన్ముడు డా.ఎఆర్ కృష్ణ

## నాటకోత్సవాల ముగింపు సభలో డాక్టర్ కేవీ రమణా చారి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : నాటకోద్యమకర్తగా ఆధునిక తెలుగు సామాజిక నాటకానికి విశేష కృషి చేసిన వ్యక్తి డా,,ఎ.ఆర్ కృష్ణ కారణజన్ముడని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి రమణ చారి అన్నారు. డా.ఎ.ఆర్ కృష్ణ జయంతి సందర్భంగా డా.ఎన్.జె. భిక్షుకు ఎ.ఆర్ కృష్ణ , దుగ్గిరాల స్మారక పురస్కారం ప్రధానోత్సవం కార్యక్రమం కిన్నెర ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలో ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.వి రమణాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు నాటకరంగానికి ఏఆర్ కృష్ణ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. వృత్తి కళాకారుల సంక్షేమం కోసం 1971లో రంగస్థల కళాకారులు, ఔత్సాహిక కళాకారుల కోసం సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం డా. ఎన్.జె. భిక్షు కు ఎ.ఆర్. కృష్ణ , దుగ్గిరాల స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు. సభకు ముందు యు. సుబ్బరాయ శర్మ సౌజన్యంతో శ్రీజయా ఆర్ట్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో డా శ్రీజ సాదినేని దర్శకత్వంలో "డస్ట్ బిన్స్" నాటిక మూల కథ, డా. మద్దాళి ఉషా గాయత్రి, పద్మభూషణ్ ఎ.ఆర్.కృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్, చిలకలూరిపేట నిర్వహణలో మద్దుకూరి రవీంద్ర బాబు రచన, దర్శకత్వంలో"మా ఇంట్లో మహా భారతం" హాస్య నాటికను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల, సినీ నటులు, దర్శకులు యు.సుబ్బరాయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి : డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెలలో జరుగబోయే ఇండియన్ ఫారెస్ సర్వీస్ (మెయిన్ ) పరీక్ష నిర్వహణపై జరిగిన సమావేశంలో స్టేట్ అబ్జర్వర్ జె. పవిత్రన్ కుమార్‌తో జిల్లా రెవెన్యూ అధికారి పాల్గొని వెన్యూ సూపర్‌వైజర్,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్,లైన్ డిపార్టుమెంట్ అధికారులకు సూచించారు. యు.పి.ఎస్.సి. నిర్వహించే ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ (మెయిన్ ) 2025 ఈనెల 16వ తేదినుంచి 18వ తేదివరకు,ఈనెల 23వతేది వరకు ఏడు రోజులు జరుగనుందన్నారు. ఈ పరీక్షలు రెండు సెషన్లలో ఉద యం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు,మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటలవరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు దిల్‌సుఖ్‌నగర్‌లోని నోబుల్ డిగ్రీ అండ్ పి.జి. కాలేజీ సెంటర్‌లో కేటాయించ,అందులో 227 మంది అభ్యర్థులు హాజరు కానున్నరని ఆయన పేర్కొన్నారు. యు.పి.ఎస్.సి. ఆదేశాల మేరకు ఈసారి పరీక్ష కేంద్రాల్లో ఆన్‌లైన్ ఫేస్ అథెంటికేషన్ సిస్టం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియపైయు.పి.ఎస్.సి. అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా వెన్యూ సర్వీసర్లు,ఇన్విజిలేటర్లను అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో నగర ట్రాఫిక్ ఏ.సి.పి. కె.సత్యనారాయణ,వి. చంద్రకుమార్,వెన్యూ సూపర్‌వైజర్ ఆర్.పి.ఎస్. విఠల్,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ కె. మహేశ్వర్, రూట్ ఆఫీసర్ ఓం కుమార్,సూపర్‌వైజర్ మహ్మద్ రహీమ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారుల అండగాతో అక్రమ నిర్మాణాలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని 5 డివిజన్లలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నియంత్రించాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అందినకాడికి దండుకుంటూ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వం ఒక పక్క అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని చెపుతుంటే మరోపక్క నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. కళ్ళముందే బహుళ అంతస్తులు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. లోపాయికారులుగా ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కయి నాకింత నీకింత అనే ధోరణిలో వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొడుతున్నారు. కొంతమంది జి+1 అనుమతులు పొంది అనధికారికంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులు మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారులకు మాత్రం భారీగానే ముడుపులు చేరుతున్నాయి అన్నది బహిరంగ రహస్యం. ఇప్పటికయినా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌కు సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# యూనివర్సిటీ క్యాంపస్‌లా సిటీ సెంట్రల్ లైబ్రరీ!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సిటీసెంట్రల్ లైబ్రరీ (శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయం)లో గ్రంథాలయ వారోత్సవాలు నేటినుండి నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లైబ్రరీ చరిత్ర సంక్షిప్తంగా ...

హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ 1961 అక్టోబర్ 2న ప్రారంభమైంది. 64యేళ్ళు పూర్తి అయ్యింది.

హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కు ఇప్పటివరకు 9మంది ఛైర్మెన్లు బాధ్యతలు నిర్వహించారు. పి.కదిరావన్ ఐఏఎస్(6 ఫిబ్రవరి 24నుండి 10డిసెంబర్ 2024 )ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారు. సంస్థ తొలి ఛైర్మెన్‌గా కోదాటి నారాయణరావు(1961-64), దేవులపల్లి రామానుజరావు (1965-72), మామిడి భోజిరెడ్డి(1973-87), ఏ.శ్రీనివాస్ (1988-92), రమేశ్‌రెడ్డి(1992-98),గడ్డం శ్రీనివాస్ యాదవ్(2006-10) సామ కృష్ణారెడ్డి(2010-14)కే.ప్రసన్న(2017-5జనవరి 24)పి.కదిరావన్ ఐఏఎస్6 ఫిబ్రవరి 24నుండి 10డిసెంబర్ 2024) కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి(11డిసెంబర్ 24 నుండి...).ఈ గ్రంథాలయంలో 2లక్షలకు పైగ పుస్తకాలు ఉన్నాయి.ఓందేవి మహేంద్ర,కే.రామారావు, పాండురంగారెడ్డి, జనార్ధనరెడ్డి, ఇక్బాల్ ముజఫర్ అహ్మద్, జనార్ధనెడ్డి(రెండోసారి), రాఘవరావు... ఉమారాణి, వి.నాగేశ్వరరావు.పి.పద్మజ(18 జూన్ 2018 నుండి కార్యదర్శిగా పనిచే స్తున్నారు. ఇలా31మంది కార్యదర్శులు బాధ్యతలు నిర్వహించారు .గ్రంథాలయ సంస్థ పరిధిలో 82గ్రంథాలయాలు పనిచేస్తున్నాయి.ఓందేవి మహేంద్ర తొలికార్యదర్శి(1960-65)పనిచేసారు. ఓందేవి మహేంద్ర, ఆర్.లలిత, ఎం.అలివేలు, తలత్ జహాన్, పి.నీరజ(3సార్తు), కే.శశిజాదేవి, ఉమారాణి, పద్మజ 8మంది కార్యదర్శులు మహిళలే కావడం విశేషం.సిటీ సెంట్రల్ లైబ్రరీ పోటీపరీక్షలకు సిద్ధ మవుతున్న యువతకు ప్రధాన కేంద్రంగా మారింది. వీరికోసం ప్రత్యేక కంప్యూటర్ హాల్ ఉంది. టెక్స్ట్‌బుక్ సెక్షన్.పోటీపరీక్షల బుక్ సెక్షన్, పాతన్యూస్ పేపర్ల సెక్షన్, బాలల కోసం ప్రత్యేక సెక్షన్ , సీనియర్ సిటిజన్స్ సెక్షన్, పీరియాడికల్స్ సెక్షన్, విద్యార్థినులకోసం గ్రౌండ్ ఫ్లోర్‌లో , విద్యార్థుల కోసం సెకండ్ ఫ్లోర్‌లోనూ, గ్రౌండ్ ఫ్లోర్‌లోనూ రీడింగ్ హాల్స్, వరండాలోనూ రీడింగ్ కోసం ఏర్పాట్లు చేసారు.అంధుల కోసం ప్రత్యేక కంప్యూటర్ రూం ఉంది. రోజువారి పుస్తకాలు తీసుకెళ్ళేవారి కోసం, పుస్తకాలు చదివేవారికోసం పుస్తక భాండాగారం సెక్షన్ వుంది. దాన్లో మహిళల రీడింగ్ టేబుల్స్ ఉన్నాయి. ప్రాంగణంలోనూ రీడింగ్ కోసం కెటాయించారు. సీసీఎల్ చుట్టూ పార్కింగ్ సౌకర్యం కోసం రోడ్డు



నిర్మించారు. మహిళలకు ప్రత్యేక టాయ్‌లెట్స్, యువకులకోసం ప్రత్యేక టాయ్‌లెట్స్ , కింద్ర గ్రౌండ్‌ఫ్లోర్‌లోకూడా టాయిలెట్స్ ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకోసం ఫస్ట్‌ఫ్లోర్‌లో ఓ ఆడిటోరియం, గ్రంథాలయ ప్రాంగణంలో ఓపెన్ ఆడిటోరియం ఉన్నాయి. విద్యార్థులు పోటీపరీక్షలకు ఆటంకం అవుతుందని ఇటీవల ఎక్కువగా సాంస్కృతిక కార్యక్రమాలకు ఆడిటోరియంలను బుక్ చేయడం లేదు. పోటీపరీక్షలకు సంబంధించిన కోచింగ్ సెంటర్స్ వాళ్ళు అవగాహనాతరగతులు తరచుగా నిర్వహించడం జరుగుతుంది. చిక్కడపల్లి లోని వివేక్‌నగర్‌లో ఈ గ్రంథాలయం పుస్తకప్రియలుకు అందుబాటులో ఉంది. మౌలిక వసతలు కల్పన, మంచినీటి సౌకర్యం, సీసీకెమెరాలు, ఫ్లడ్ లైట్స్‌సౌకర్యం , సెక్యూరిటీగార్డ్స్ ఏర్పాటు చేసారు. ఇటీవల శ్రీరేణుకా ఎల్లమ దేవాలయాలన్ని నిర్మించారు.ఆధ్యాత్మికశోభ తీసుకువచ్చారు. ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం, బుద్దుని విగ్రహం, తెలుగుతల్లి విగ్రహాలు ఏర్పాటుచేయబడ్డాయి. గ్రంథాలయ ప్రాంగణాన్ని మొత్తం అందమైన పెయింటింగ్స్‌తో స్పూర్తివంతంగా తీర్చిదిద్దారు.ప్రాంగణమంతా మంచి పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దారు. ఓ లైబ్రరీలా కాకుండా ఓ యూనివర్సిటీ క్యాంపస్‌లా ఈ సిటీసెంట్రల్ లైబ్రరీ పనిచేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక లైబ్రరీ అభివృద్ధి వేగవంతం అయ్యింది. తొలి ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి తరువాత ఇప్పుడు ఛైర్మెన్‌గా కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి డిసెంబర్ 24నుండి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయ వారోత్సవాలు నేటినుండి-కార్యద ర్శి పి.పద్మజ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి (నవంబర్ 14)వారం పాటు జరుగుతాయని కార్యదర్శి పి.పద్మజ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు, పుస్తక ప్రదర్శన,కొత్త చందాదారులను చేర్చుకోవడం,మహిళాఉద్యోగుల దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.

# మధుమేహంపై జాగ్రత్త వహించాలి

**తెలంగాణ దేశంలో నాలుగో స్థానంలో డాక్టర్ శరత్ చంద్ర**




బంజారాహిల్స్,మేజర్ న్యూస్:ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ నగర్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో జయంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ కే. శరత్ చంద్ర మాట్లాడుతూ మధుమేహం వేగంగా పెరుగుతోందని, ఇది గుండె, మెదడు, కిడ్నీలకు తీవ్రమైన ప్రమాదం కలిగిస్తుందని హెచ్చరించారు. మధుమేహ రోగుల్లో 80% మందికి రక్తపోటు కూడా ఉంటుందని, ఇది సమస్యను మరింత ప్రమాదకరంగా మారుస్తుందని తెలిపారు.తెలంగాణాలో మధుమేహం ప్రబలంగా ఉండి దేశంలో నాలుగో స్థానంలో ఉందన్నారు. యువతలోనూ ఈ వ్యాధి పెరుగుతుండటం ఆందోళనకరమని చెప్పారు. అధిక కార్బోహైడ్రేట్ ఆహారం, శారీరక శ్రమలేని జీవనశైలి ప్రధాన కారణాలని నిపుణులు సూచించారు.కిడ్నీ, స్ట్రోక్, న్యూరోపతి వంటి తీవ్రమైన సమస్యలకు మధుమేహమే మూలమని వైద్యులు ప్రవీణ్ కుమార్, ప్రణుతి, సుందర్ సింగ్‌ల వివరించారు. నియంత్రిత ఆహారం, రెగ్యులర్ వ్యాయామం, సమయానికి పరీక్షలు, ఆధునిక ఔషధాలతో మధుమేహాన్ని సమర్థంగా నియంత్రించవచ్చని తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ రంగాచార్యులు ఇక లేరు

హైదరాబాద్, మేజర్ న్యూస్:సీనియర్ జర్నలిస్ట్ మరింగంటి రంగాచార్యులు గురువారం మధ్యాహ్నము మరణించారు. ఆయన వయస్సు 74 సంవత్సరాలు. ఆయనకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. 1975లో ఆంధ్రభూమిలో చేరిన ఆయన దాదాపు 30 ఏళ్ళ పాటు అదే పత్రికలో కొనసాగారు. సీనియర్ జర్నలిస్టు రంగాచారి మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా అంత్యక్రియలు శుక్రవారం ఉదయం ఆల్వాల్ స్మశానవాటికలో జరుగుతాయి.ఆయనకు కోకిలం సాహితీ



సంస్కృతిక సంస్థతో అనుబంధం ఉంది. ఆయన గత ఏడాదిగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేట లో జన్మించారు.ఆయన తన కుమారునితో సైనికపురిలో ఉంటున్నారు సతీమణి విజయ 1997లో కన్నుమూసారు.

## రోగులు కోలుకోవడంలో ఫిజియోథెరపీ కీలకం : డా. భాస్కర్ రావు

**ఘనంగా కిమ్స్ ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్**



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: రోగులు కోలుకోవడంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. భాస్కర్ రావు. గురువారం కిమ్స్ హాస్పిటల్స్ లో కిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నారు. రోగికి శస్త్రచికిత్సలు చేసిన తర్వాత పూర్తి పాత్ర ఫిజియోథెరపిస్టులదే అన్నారు. కిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ 2020 బ్యాచ్ విద్యార్థుల కృషి, సహనం మరియు నిబద్ధతను కొనియాడారు. కరోనా మహమ్మారి వంటి కష్టకాలంలో కూడా వారు తమ విద్యను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు, డా. హరిని చెబ్రోలు మాట్లాడుతూ పట్టభద్రులను అభినందిస్తూ, వైద్యసేవ ల్లో దయ, నిష్ఠ, వృత్తి నైపుణ్యాన్ని కాపాడాలని సూచించారు.డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకాడెమిక్స్ డా. మనిమాలా రావు, డా. రాజ్ గోపాల్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమదాలు జరిగినప్పుడు చేసిన శస్త్రచికిత్సలలో తర్వాత ఈ ఫిజియోథెరపీ వల్లే వాలు త్వరగా కోలుకోవడానికి అస్కారం ఉంటుంది. అలాగే మెదడు సంబంధిత వ్యాధులకు కూడా ఈ ఫిజియోథెరపీ చాలా ఉపయోగపడుతుందన్నారు. పక్షవాతం వచ్చినప్పుడు చికిత్స తర్వాత పూర్తిగా ఫిజియో మీదనే ఆధారపడి వారు సాధారణంగా అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఇక్కడ మీరు నేర్చుకున్న పలువురికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. భారత్ కాంత్ రెడ్డి, సిఓఓ, కిమ్స్ హాస్పిటల్స్, డా. ఐ. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్, కిమ్స్ ఫిజియోథెరపీ కళాశాల మరియు అధ్యాపక బృందం డా. సుధీంధ్ర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను చైతన్యం చేయగలిగితే రాజ్యాధికారం సుసాధ్యం

**- బీసీలు ధర్మ ప్రభువులు -గ్రామస్థాయి నుండి బీసీలను చైతన్య పరచాల్సిన అవసరం ఉంది -బీసీలు చైతన్యమైతే 42 శాతం రిజర్వేషన్లే కాదు రాజ్యాధికారమే చేజిక్కించుకుంటాం -మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రామస్థాయి నుండి బీసీలను చైతన్యం చేసి ఢిల్లీ స్థాయి వరకు పోరాటం చేస్తే 42% రిజర్వేషన్లే కాదు బీసీల రాజ్యాధికారం సాధ్యమని మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షులు నర్సింగరావు అన్నారు. గురువారం బీసీల ధర్మదీక్ష ధర్నా చౌక్ లో జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కటకం నర్సింగరావు మాట్లాడుతూ బీసీల అందరిని ఏకం చేయాలన్న సదుద్దేశంతో తాము కూడా గత ఏడాదికాలంగా మన ఆలోచన సాధన సమితి స్థాపించి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బీసీ ఉద్యమాన్ని విస్తరించేదుకు కృషి చేస్తున్నామన్నారు. బీసీలకు ప్రభుత్వం హామీ ఇచ్చి ఆమె నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూనే ధర్మదీక్షకు పూనుకున్న బీసీలందరూ ఇంకా ఐక్యమైతే బీసీల రాజ్యాధికారమే సాధించుకోవచ్చు అన్నారు. బీసీలందరూ ధర్మ ప్రభువులని వారందరికీ న్యాయం జరిగేందుకు బీసీలంతా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు న్యాయం జరిగేంత వరకు మన ఆలోచన సాధన సమితి ప్రతి పోరాటంలో ముందుంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు.

# హాంస్టెక్ కాలేజీలో ఫ్రెషర్స్ పార్టీ సందడి - విద్యార్థుల సృజనాత్మకతకు వేదికైన వేడుక

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: హాంస్టెక్ కాలేజ్ ఆఫ్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ కొత్త విద్యార్థులకు స్వాగతం పలుకుతూ గురువారం జేఆర్‌సీ కన్వెన్షన్స్ అండ్ ట్రేడ్ ఫెయిర్స్‌లో వినూత్నంగా "ఫ్రెషర్స్ పార్టీ 2025"ను నిర్వహించింది. సంగీతం, నృత్యాలు, సందడితో కార్యక్రమం ఘనంగా జరిగింది. పలువురు విభాగాల విద్యార్థులు అలరించిన నృత్య ప్రదర్శనలు హాల్లో ఉత్సాహాన్ని నింపాయి. వేదికపై రంగుల వెలుగు, విన్యాసాలు కళకళలాడగా, విద్యార్థుల హర్షధ్వానాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విభిన్న ఆటలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సృజనాత్మక కార్యక్రమాలతో పాటు "హాంస్టెక్ యువరాజు యువరాణి 2025" ఎంపిక పోటీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ పోటీ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను, వ్యక్తిత్వాన్ని ప్రదర్శించే అవకాశం పొందారు. కార్యక్రమం సందర్భంగా హాంస్టెక్ సీఈవో అజితా రెడ్డి మాట్లాడుతూ..."ఫ్రెషర్స్ డే అనేది విద్యార్థుల సృజనాత్మక ప్రయాణానికి మొదటి అడుగు. యువత తమ ప్రతిభను వ్యక్తపరచుకునే వేదికను అందించడం మా




గర్వకారణం" అని పేర్కొన్నారు. సీబీఓ సప్నా మాట్లాడుతూ..."కొత్త ఆరంభాల ఉత్సాహాన్ని జరుపుకునే వేడుకే ఫ్రెషర్స్ పార్టీ. విద్యార్థులు కలిసిమెలిసి బంధాలు నిర్మించుకునేందుకు ఇది మంచి అవకాశం" అని తెలిపారు. రుచికరమైన ఆహారం, సంగీతం, సందడితో వేడుక ముగిసింది. హాంస్టెక్ ఫ్రెషర్స్ పార్టీ2025 కొత్త విద్యా సంవత్సరానికి ఆనందకర ఆరంభంగా నిలిచింది.